కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటా!

బండ్లగూడ జాగీర్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి

- ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసిన రాజేందర్‌రెడ్డి



ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను సన్మానిస్తున్నమాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

బండ్లగూడ: కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి తిరిగి పార్టీకి దగ్గరవుతున్నారు. కొన్ని రోజుల క్రితం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం చేసే సమయంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి వారి అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పుడు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారు. ఆయన అధ్యక్షతన అవిశ్వాస తీర్మానం పెట్టవద్దని డిప్యూటీ మేయర్‌కు తెలిపినా అది ఆగలేదు. అనంతరం కొన్ని రోజుల తరువాత ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వివిధ కారణాల వల్ల మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఆదివారం తిరిగి పార్టీలో చురుకుగా పాల్గొనేందుకు అన్నీ సిద్ధం చేసుకున్నట్లు తెలుపు తూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మాజీ కార్పొరేటర్లు సంతోషిరాజిరెడ్డి, చంద్రశేఖర్, 16వ డివిజన్ ఇన్‌చార్జి టింకురెడ్డి, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ నవీన్‌కుమార్, హైదర్షాకోట్ గ్రామ అధ్యక్షుడు నర్సింగ్‌రావు, మాజీ ఎంపీటీసీ సంతోష్‌ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు రవికాంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్, లక్ష్మారెడ్డి, యాదిరెడ్డి, పి.వెంకట్‌రెడ్డి, కుమార్‌యాదవ్, రాజేష్, బాబు, ఎం.వెంకట్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హక్కులపై వీధి వ్యాపారులకు అవగాహన

మణికొండ: వీధి వ్యాపారుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాయని, హక్కులనూ కల్పించాయని వాటిని తెలుసుకుని తమ వ్యాపారాలను నిశ్చింతగా చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు డి.సీతారాం అన్నారు. ఆదివారం పార్టీ నాయకులతో కలిసి గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమంలో భాగంగా మణికొండ శివాలయం సమీపంలో వారితో మాట్లాడారు. ప్రతి వీధి వ్యాపారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వారి నుంచి ఎలాంటి రుసుములు వసూలు చేయవద్దన్నారు. వారికి అవసరమైన బాత్ రూంలు తదితర సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత స్థానిక మున్సిపాలిటీలపై ఉందన్నారు. మున్సిపాలిటీలలో సదరు చట్టానికి వ్యతిరేకంగా తైబజార్‌లు వసూలు చేస్తున్నారని, దాన్ని వ్యతిరేకిస్తు ది సిటిజన్ కౌన్సిల్ నాయకులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు. త్వరలోనే మున్సిపాలిటీలో వీధి వ్యాపారుల సమస్యలు తొలగిపోతాయన్నారు. నాయకులు ఎ.లక్ష్మణ్‌రావు, ఎ.శ్రీకాంత్, ఎస్.శ్రీకాంత్, జి.విఠల్, యాలాల కిరణ్, షేక్ ఆరీఫ్, సుమనళిని, రేఖ, బాలాజీ పాల్గొన్నారు.



వీధి వ్యాపారులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నేటి నుంచి విద్యార్థులకు సమ్మర్ క్యాంప్‌లు

మణికొండ: విద్యార్థుల్లోని ప్రతిభకు మరింత మెరుగుపెట్టేందుకు ప్రభుత్వం వేసవి సెలవుల్లో చేపట్టిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గండిపేట మండల విద్యాధికారి కె. విజయ్‌కుమార్ సూచించారు. వేసవిలో విద్యార్థులకు చిత్రలేఖనం, యోగా, పెయింటింగ్, స్పోకన్ ఇంగ్లిష్, డిజిటల్ లెర్నింగ్, కథలు, చేతిరాత, ఇండోర్ గేమ్స్, పర్సనాలటీ డెవలప్‌మెంట్ లాంటి అంశాలను నేర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ నేపథ్యంలో హైదర్‌షాకోట్, కోకాపేట ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం నుంచి ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూ చించారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు తరగతులు ఉంటాయన్నారు. 6 నుంచి 14 సంవత్సరాల వయసు బాలబాలికలు ఇందులో చేరవచ్చన్నారు.

వైభవంగా కట్ట మైసమ్మ ఆలయ వార్షికోత్సవం

బండ్లగూడ: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. హైదర్షాకోట్‌లోని శ్రీ కట్ట మైసమ్మ దేవాలయ 4వ వార్షికోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు 'ప్రజావాణి'

రాజేంద్రనగర్: జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రజల సౌకర్యార్థం సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఉప కమిషనర్ డాక్టర్ రవికుమార్ తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని శాఖల అధికారులు ప్రజావాణిలో అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. అత్తాపూర్, మైలార్‌దేవ్‌పల్లి, శాస్త్రిపురం, సులేమాన్‌నగర్, రాజేంద్రనగర్ డివిజన్లకు చెందిన ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజావాణి ద్వారా తమ దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తామని డీసీ స్పష్టం చేశారు.

'పది' విద్యార్థులకు సన్మానం

మణికొండ: పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులను గండిపేట మాజీ కౌన్సిలర్ గోపాల సునీత గణేష్ ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చదువుతోనే మన జీవితాలను మార్చుకునే అవకాశం కలుగుతుందన్నారు. అందుకు కష్టపడి చదువుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లోనూ ఇదే ఉత్సాహంతో చదివి ఉత్తమ మార్కులు సాధించాలన్నారు. ఈ విద్యా సంవత్సరం ఉత్తమ మార్కులు సాధించి గండిపేట గ్రామానికి మంచిపేరు తెచ్చారని కొనియాడుతూ వారిని అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో గండిపేట గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య

మణికొండ: కొంత కాలంగా కడుపు నొప్పితో బాధ పడుతున్న ఓ అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ తన గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నార్సింగి పోలీసుల సమాచారం మేరకు... శ్రీరాంనగర్ కాలనీ ప్లాట్ నెంబర్ 215లోని అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న శ్యామల్‌రావు(48) కొంత కాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. శనివారం సాయంత్రం తీవ్రంగా కడుపునొప్పి రావటంతో అది భరించలేక గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కుమారుడు వంశీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఘనంగా బసవేశ్వర జయంతి



ఉత్సవాల్లో పాల్గొన్న బీజేపీ ఇన్‌చార్జి, కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బృందావన్ కాలనీలో విశ్వగురు బసవేశ్వర జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బసవేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో మరింత పెద్ద ఎత్తున విశ్వ గురు బసవేశ్వర జయంతి ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. స్థానిక నేతలు, నిర్వాహకులు జి.పాండుయాదవ్, రావుల భాస్కర్, నోముల సత్యం, సంజయ్, సదానంద్, శివానంద్, అమర్, అమ్రేష్, పవన్, హరి, మల్లికార్జున్, శేఖర్, నర్సింగ్, శంకర్‌రెడ్డి, లోకేష్, శివరాజ్, అమర్ పాల్గొన్నారు.